ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా భారత నావికాదళం వ్యూహాత్మకంగా పనిచేస్తోందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు.

2. రైతుల ఉత్పత్తులకు సరైన , లాభదాయకమైన ధరలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

3. ఉత్తరప్రదేశ్‌లోని 10, ఉత్తరాఖండ్‌లోని ఒక స్థానంతో సహా మొత్తం 11 రాజ్యసభ స్థానాల ద్వైవార్షిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది.

4. జపాన్ లో జరుగుతున్న ఆసియా గేమ్స్ 2026 పోటీల్లో పలు విభాగాల్లో ఈరోజు భారత్ పలు పతకాలను సాధించింది. ప్రస్తుతం 52 పతకాలతో పట్టికలో 10వ స్థా నంలో కొనసాగుతోంది.

**RAJNATH - NAVY COMMANDERS CONFERENCE**

అభివృద్ధి చెందుతున్న సాంకేతికత , అనూహ్య పరిస్థితుల కారణంగా తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత్ భౌగోళిక-వ్యూహాత్మక ఆలోచన , ఆకస్మిక ప్రణాళికలను అంతర్భాగంగా చేసుకోవాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన నావికాదళ కమాండర్ల సమావేశంలో మంత్రి ప్రసంగిస్తూ... 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా భారత నావికాదళం వ్యూహాత్మకంగా పనిచేస్తోందని తెలిపారు. దేశ ఇంధన సరఫరా మార్గాలను , జాతీయ ప్రయోజనాలను పరిరక్షించడంలో

నావికాదళ వృత్తి నైపుణ్యం , కార్యాచరణ సంసిద్ధతను ఆపరేషన్ ఉర్జా సురక్షా మరోసారి ప్రదర్శించిందని పేర్కొన్నారు.

NSD

**CHAUHAN FARMERS**

రైతుల ఉత్పత్తులకు సరైన , లాభదాయకమైన ధరలు అందేలా ప్రభుత్వం బహుముఖ వ్యూహంపై పని చేస్తోందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఈ వ్యూహంలో పంట కోతానంతర నిర్వహణ, శాస్త్రీయ గిడ్డంగులు, మార్కెటింగ్ వ్యవస్థల బలోపేతం వంటివి ఉన్నాయని పేర్కొన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ వ్యవసాయ సదస్సు - రబీ క్యాంపెయిన్ 2026 రెండవ రోజు కార్యక్రమంలో శివరాజ్ సింగ్ ప్రసంగిస్తూ... కంది , మినుములు, మసూర్ పప్పులను కనీస మద్దతు ధరకు 100 శాతం ప్రభుత్వమే సేకరిస్తుందని, 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా ఏర్పాట్లు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

BYTE ... SHIVRAJ

NSD

**MANOHAR LAL - CAMPAIGN**

సేవా సంకల్, జన్ భాగీదారి స్ఫూర్తితో రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలు స్వచ్ఛతా హి సేవ 2026 ప్రచారాన్ని ఒక ప్రజా ఉద్యమంలా మార్చాలని కేంద్ర గృహ , పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ పిలుపునిచ్చారు. ఈనెల 17న మొదలైన ఈ ప్రచారం వచ్చేనెల 17వ తేదీన ముగుస్తుంది. నెల రోజుల పాటు జరిగే స్వచ్ఛత హి సేవా ప్రచార ఏర్పాట్లను మంత్రి ఈరోజు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... స్వచ్ఛతను స్వభావం , సంస్కారం, వ్యవహారంలో అంతర్భాగంగా మార్చేందుకు పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యం , క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్పు , నిరంతర ప్రయత్నాలు అవసరమని అన్నారు. రేపు జరిగే ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్ కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షిస్తూ , రాష్ట్రాలు ముందుగానే భారీ శ్రమదాన కార్యక్రమాలకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.

NSD

**SITHARAMAN AIIB ANNUAL MEETING**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ , సౌదీ అరేబియా ఆర్థిక మంత్రి మహమ్మద్ అల్జదాన్ తో దోహాలో జరిగిన AIIB వార్షిక సదస్సులో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ , విద్య రంగాలలో సహకారాన్ని ఇరువురు నేతలు సమీక్షించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... సౌదీ అరేబియా భారత్ కు విశ్వసనీయమైన , విలువైన వ్యూహాత్మక భాగస్వామి అని అభివర్ణించారు. అనంతరం సీతారామన్ స్విట్జర్లాండ్ AIIB గవర్నర్, అంబాసిడర్ పీట్రో లాజెరీతో కూడా సమావేశమై , NIIF, గిఫ్ట్ IFSC సహా భారత్ లో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. నేపాల్ ఆర్థిక మంత్రి స్వర్ణిమ్ వాగ్లేతో వరద సహాయక చర్యలు , ద్వైపాక్షిక ప్రాజెక్టులపై చర్చలు జరిపారు.

NSD

**JAISHANKAR ASIA SOCIETY**

చైనాతో భారత సంబంధాలు గతేడాది కన్నా మెరుగ్గా ఉన్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ అన్నారు. న్యూయార్క్ లో ఆసియా సొసైటీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో జైశంకర్ మాట్లాడుతూ... సరిహద్దు ఉద్రిక్తతల పరిష్కారం తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయని, ద్వైపాక్షిక సంబంధాల క్షీణత ఏ దేశానికీ ప్రయోజనం చేకూర్చదని అన్నారు. భారత్-అమెరికా దేశాలు వాణిజ్య ఒప్పందంపై ఒక అవగాహనకు వచ్చాయని తెలిపారు. భారత్ చిన్న ఉత్పత్తిదారులు, చిన్న కర్మాగారాలు ఉన్న సమాజమని పేర్కొన్నారు. భారత్, అమెరికాల మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం ఉండటమే కాకుండా , ఉత్పత్తి తీరు, సమాజ స్వభావం కూడా చాలా భిన్నంగా ఉన్నాయని మంత్రి అన్నారు.

NSD

**FCRA-JPC MEETING**

విదేశీ విరాళాల (నియంత్రణ) సవరణ బిల్లు , 2026ను పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ రెండవ సమావేశం ఈరోజు న్యూఢిల్లీలోని పార్లమెంట్ అనుబంధ భవనంలో జరిగింది.

హోం వ్యవహారాలు ,  న్యాయ మంత్రిత్వ శాఖల అధికారులు ప్రతిపాదిత చట్టంలోని వివిధ నిబంధనలపై సభ్యులకు వివరించారు. ఈ బిల్లులోని నిబంధనలను పరిశీలించి , 2026 శీతాకాల సమావేశాల నాటికి పార్లమెంటుకు తన నివేదికను సమర్పించే బాధ్యతను ఈ కమిటీకి అప్పగించారు.

NSD

**EC BYPOLL NOTIFICATION**

ఉత్తరప్రదేశ్‌లో 10 స్థానాలు, ఉత్తరాఖండ్‌లో ఒక స్థానం సహా మొత్తం 11 రాజ్యసభ స్థానాల ద్వైవార్షిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి, బీజేపీ నేత BL వర్మ, సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్ , BSP నాయకుడు రామ్జీ సహా మరో ఆరుగురు నేతల పదవీకాలం నవంబర్ 25న ముగుస్తుంది. ఉత్తరాఖండ్‌కు చెందిన నరేష్ బన్సల్ పదవీ కాలం కూడా నవంబర్ 25న ముగుస్తుంది. పశ్చిమ బెంగాల్ లోని ఒక రాజ్యసభ స్థానం ఉప ఎన్నికకు కూడా కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. TMC MP రుక్మిణి మాలిక్ రాజీనామా కారణంగా ఈ స్థానం ఖాళీ అయింది. ఈరోజు నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, అక్టోబర్ 16న పోలింగ్ జరగనుంది.

NSD

**RAMMOHAN NAIDU ROUTES ASIA**

భారత్ ప్రపంచ విమానయాన ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో రూట్స్ ఆసియా 2027 ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రపంచంలో మూడవ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా అవతరించేందుకు భారత్ కృషి చేస్తోందన్నారు. ప్రస్తుతం ప్రయాణికుల సంఖ్య 24 కోట్లు ఉండగా, 2047 నాటికి 130 కోట్లకు చేర్చడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. దేశంలో పనిచేస్తున్న విమానాశ్రయాల సంఖ్య 2014లో 74 ఉండగా, ప్రస్తుతం 166కు పెరిగిందని మంత్రి ఉద్ఘాటించారు. వచ్చే ఏడాది మార్చి 16వ తేదీ

నుంచి న్యూఢిల్లీలో జరిగే 23వ రూట్స్ ఆసియా 2027కు భారత్ ఆతిథ్యం ఇ స్తుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

BYTE … RAMMOHAN

NSD

**REV DELHI BARAPULLA**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో బరపుల్లా 3వ దశ కారిడార్‌ను ప్రారంభించారు. ఈ కారిడార్ జాతీయ రాజధానిలోని తూర్పు , దక్షిణ ఢిల్లీ మధ్య అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. అనంతరం 19 వందల కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు అమిత్ షా ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా , మంత్రులు ప్రవేశ్ సాహిబ్ సింగ్ , ఆశిష్ సూద్, తదితరులు పాల్గొన్నారు.

NSD

**ASIAN-GAMES**

జపాన్‌లోని ఐచి-నాగోయా వేదికగా జరుగుతున్న ఆసియా గేమ్స్ 2026 పోటీల్లో పలు విభాగాల్లో ఈరోజు భారత్ ఆధిపత్యం ప్రదర్శించి పలు పతకాలను సాధించింది. మహిళల 400 మీటర్ల రిలే రేసులో భారత జట్టు బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. భారత బృందం రేసును 3 నిమిషాల 29.69 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. పురుషుల 400 మీటర్ల రిలే విభాగంలో భారత జట్టు కాంస్య పతకాన్ని సాధించింది. మహిళల ట్రాప్ షూటింగ్ వ్యక్తిగత విభాగంలో నీరూ ధండా బంగారు పతకం సాధించారు. అంతకుముందు ఆశిమా అహ్లావత్, మనీషా కీర్‌లతో కలిసి మహిళల ట్రాప్ టీమ్ విభాగంలో కూడా భారత్‌కు రజత పతకాన్ని అందించడంలోనూ ఆమె కీలక పాత్ర పోషించారు. మరోవైపు, అథ్లెటిక్స్ లో గుల్వీర్ సింగ్ పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ప్రస్తుత ఆసియా గేమ్స్ లో గుల్వీర్‌కు ఇది మూడో పతకం కావడం విశేషం. మహిళల హైజంప్‌లో పూజా సింగ్

కాంస్య పతకాన్ని గెలుచుకుంది. బాక్సింగ్ విభాగంలో పురుషుల 90 కేజీల కేటగిరీ సెమీఫైనల్లో నరేందర్ బెర్వాల్ కాంస్య పతకం సాధించారు. ఇప్పటి వరకు భారత్ 6 స్వర్ణాలు, 21 రజతాలు, 25 కాంస్య పతకాలతో మొత్తం 52 పతకాలు సాధించి, పతకాల పట్టికలో 10వ స్థానంలో కొనసాగుతోంది.

NSD

**DDWS - SUJAL GRAM SAMVAD**

తాగునీరు, పారిశుద్ధ్య శాఖ ఈరోజు బహుభాషా సుజల్ గ్రామ సంవాద్ 11వ సంచికను నిర్వహించింది. గ్రామీణ తాగునీటి వ్యవస్థల నిర్వహణ పర్యవేక్షణపై గ్రామపంచాయతీ ప్రతినిధులు, స్థానిక వర్గాలతో ప్రత్యక్షంగా సంభాషించేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికను అందిస్తుందని జలశక్తి మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**JHARKHAND GI TAG**

జార్ఖండ్ సాంప్రదాయ జానపద వాయిద్యం మందర్ కు GI ట్యాగ్ లభించింది. చెన్నై కేంద్రంగా పనిచేసే భారత ప్రభుత్వ భౌగోళిక సూచికల రిజిస్ట్రీ, జార్ఖండ్ మందర్ కు ఈ GI ట్యాగ్‌ను మంజూరు చేసింది.

NSD

**SANJIO EP-I 29-09-2026**

**REV RAJNATH - NAVY COMMANDERS CONF**

Defence Minister Rajnath Singh has emphasized that India must make geo-strategic thinking and contingency planning as integral parts of its preparedness amidst challenges arising from evolving technology, unpredictability, and geographical proximity. Addressing the Indian Navy Commanders’ Conference in New Delhi today, Mr Singh said that the country's goal is clear that preparedness must reach the crisis point before the crisis itself reaches the doorstep. The Minister also underlined that the on-going 'Operation Urja Suraksha' has once again demonstrated the Indian Navy's professionalism and operational readiness to protect the country's energy supply lines and national interests. **He added that India stands firm as the first responder, preferred security partner and**

**as a symbol of trust and reliability in the Indian Ocean Region, strengthening the country's vision of MAHASAGAR. The Defence Minister noted that the presence of Indian warships in South China Sea, Mediterranean, Atlantic Ocean, demonstrates the country's blue-water force capability. The Defence Minister also commended the Indian Navy for maintaining a high level of combat readiness** noting that it is acting as a strategic anchor in realizing India’s resolve of becoming a developed nation by 2047. **He said India’s maritime power is aimed not merely at displaying the national flag at sea, but at ensuring that wherever the Tricolour is seen, it conveys security, trust and confidence.**

Deliberations during the conference included harnessing Artificial intelligence, Big Data, autonomous and uncrewed systems, cyber operations, logistics, training and technology absorption towards maintaining a Combat Ready - Credible - Cohesive - Future Ready force, guided by the principles of Jointness, Self-reliance, and Innovation.

**<<<>>> PRIYA/1615**

**SANJIO EP-I 29.09.2026**

**MANOHAR LAL - CAMAPIGN**

Union Minister for Housing and Urban Affairs Manohar Lal today called upon States and Union Territories to make the Swachhata Hi Seva 2026 campaign, a people’s movement driven by the spirit of ‘Seva Sankalp’ and Jan Bhagidari. The campaign is being observed from 17th of this month to 17th October. Mr Lal today reviewed preparations for the month-long Swachhata Hi Seva 2026 campaign. During the meeting, the Minister emphasised maximum public participation, visible change on the ground and sustained efforts to make Swachhata an integral part of the Swabhav, Sanskar and Vyavahar.

Reviewing preparations for ‘Ek Din, Ek Ghanta, Ek Saath’ on 1st October, the Minister advised States to plan large-scale Shramdaan activities in advance and ensure that the cleanliness achieved is sustained beyond the day. The meeting was attended by Urban Development Ministers and senior officials from States and Union Territories. States were encouraged to actively involve local bodies, public representatives, Resident Welfare Associations, youth and social organisations in the

campaign. The 50 cities will focus on Visible Cleanliness, Scientific Waste Management, Safe Sanitation and Jan Bhagidari, with outcome-based, technology-enabled monitoring.

**<><>NITIKA/DIPENDRA/1546**

**TRIPTI EP-I 29.09.2026**

**CHOUHAN - FARMERS**

Agriculture and Famer Welfare Minister Shivraj Singh Chouhan has said the government is working on a multi-dimensional strategy to ensure that farmers receive fair and remunerative prices for their produce. The strategy includes strengthening post-harvest management, scientific warehousing and marketing systems. Addressing the second day of the National Agriculture Conference - Rabi Campaign 2026 in New Delhi today, Mr Chouhan assured 100 per cent government procurement of tur, urad and masoor at Minimum Support Price, with arrangements to ensure payments are made within 48 hours. The Minister said India will also leverage the new market opportunities emerging from international Free Trade Agreements to connect country agricultural products, fruits, vegetables and foodgrains with global markets. Mr Chouhan said, this will help farmers secure better returns for their produce and enable India to emerge as a major food basket for the world.

<><><>DIPENDRA/1449

**SANJIO EP-I 29.09.2026**

**FCRA -JPC MEETING**

The second meeting of the Joint Parliamentary Committee (JPC) examining the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026 is currently underway at Parliament Annexe in New Delhi. The officials from the Ministries of Home Affairs and Law and Justice are expected to brief members on various provisions of the proposed legislation. The panel will also hear the views of domain experts and stakeholders, including State Bank of India Chairman Challa Sreenivasulu Setty and Additional Solicitor General of India for the Delhi High Court Chetan Sharma. The committee has been tasked with examining the provisions of the Bill and submitting its report to Parliament by the last day of the first week of the Winter Session 2026.

The Committee comprises 21 members from the Lok Sabha, nominated by the Speaker, and 10 members from the Rajya Sabha chaired

by Lok Sabha MP Sanjay Jaiswal. The Bill seeks to amend the Foreign Contribution (Regulation) Act, 2010, with the objective of making the use of foreign contributions more transparent and accountable.

**<><>AMAN/1544**

**GAURAV DP-I 29.09.2026**

**RAMMOHAN NAIDU-ROUTES ASIA**

Civil Aviation Minister K Rammohan Naidu has said that India is emerging as a major global aviation hub and working towards becoming the world's third-largest aviation market. Addressing the curtain raiser press conference on Routes Asia 2027 in New Delhi today, Mr Naidu said that India aims to increase the number of passengers six fold from around 24 crore currently to 130 crore by 2047. The Minister highlighted that the number of operational airports in the country has increased from 74 in 2014 to more than 166 currently.

**BYTE- RAMMOHAN NAIDU**
**(GNR MAIL)**

Highlighting the regional connectivity scheme UDAN, Mr Naidu said the scheme has made air travel more accessible, available and affordable across the country. The Minister said that India will host the 23rd edition of Routes Asia 2027 from 16th March next year at the Bharat Mandapam in New Delhi. The three days event will provide a platform for the region's airlines, airports, tourism authorities and aviation stakeholders to develop network strategies and ensure future route development across Asia Pacific. He said Routes Asia 2027 is expected to bring together more than 115 leading airlines and more than two thousand 500 face-to-face meetings.

**<><>DIPENDRA/1301**

**GAURAV::SUSHMA DP-I**
**29.09.2026**

**EC BYPOLL NOTIFICATION**

The Election Commission today issued notification for biennial elections for 11 Rajya Sabha seats. This includes ten seats in Uttar Pradesh and one seat in Uttrakhand. BJP leaders and Union Ministers Hardeep

Singh Puri, B L Verma, Samajwadi Party leader Ram Gopal Yadav, Ramji of BSP and six others are completing their terms on 25th November. Naresh Bansal from Uttarakhand is also completing his tenure on 25th November. The commission has also issued notification for bypoll in one seat of Rajya Sabha in West Bengal. The seat was vacant due to the resignation of TMC MP Rukmini Mallik. Nomination has started from today and polling will be held on 16th October.

**<><><>ANUPAM/1302 HRS**

**SANJIO EP-I 29-09-2026**

**DDWS- SUJAL GRAM SAMVAD**

The Department of Drinking Water and Sanitation (DDWS) today organised the 11th edition of the multilingual 'Sujal Gram Samvad'. The Ministry of Jal Shakti said that this event provided a platform for direct interaction with Gram Panchayat representatives and local communities on operation and maintenance of rural drinking water systems. Secretary of DDWS Ashok K.K. Meena underscored the critical role of Gram Panchayats in ensuring the sustainability and long-term functionality of rural drinking water systems. He highlighted the active participation of elected representatives, Village Water and Sanitation Committees and local communities as essential for delivering regular, safe and reliable drinking water services to every household.

The 11th edition of Samvad featured grassroots interactions across 4 Gram Panchayat (GP) headquartered villages. The virtual Samvad witnessed a diverse range of participants including Gram Panchayat representatives, members of Village Water and Sanitation Committee, community participants, Anganwadi workers, students, teachers, and frontline functionaries from the GPs, along with Jal Jeevan Mission State Mission Directors, and senior officers from the States.

**<><>NISHA/PRIYA/1626**

**ASIAN GAMES 2026**

In the Asian Games 2026, India today won women's 4 x 400 metre relay Gold clocking 3 minutes:29.69 seconds at Nagoya in Japan. India also bagged Bronze in Men;'s 4x400m relay. Earlier, Neeru Dhanda made history by becoming the first Indian shooter to win gold medal in the

women's trap individual event in Japan. This was after she carried India to a silver medal in the women's trap team event with Aashima Ahlawat and Manisha Keer.

Gulveer Singh bagged bronze in the men’s 5000 metre final at the Asian Games 2026 in Aichi-Nagoya. This is Gulveer’s third medal of the Games after he clinched silver in both the men’s 10,000 metre and 1500m earlier in the competition. Pooja Singh also bagged Bronze in women’s high jump today.

In Boxing, Narender Berwal won bronze in men’s boxing plus 90kg category, after losing to reigning world champion Aibek Oralbay of Kazakhstan by a unanimous 0-5 decision in the semi-final today.

India has moved up to 10th place in the 2026 Asian Games standings, bringing its total medal tally to 52. The current tally includes 6 gold, 21 silver, and 25 bronze medals.